# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in    ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు దిన పత్రిక

సంపుటి : 02    సంచిక : 196    గురువారం 26- 03 - 2026    పేజీలు : 8    వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



## రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349




# 28 న అసెంబ్లీ సమావేశం

## అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ తీర్మాణం

**అమరావతి, మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఈ నెల 28వ తేదీన ఏపీ అసెంబ్లీ సమావేశం నిర్వహిస్తున్నట్లు నోటిఫికేషన్ విడుదల అయింది. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ బుధవారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదల చేశారు. 28వ తేదీ ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా అమరావతిని ఏపీ రాజధానిగా ప్రకటిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయనుంది. అసెంబ్లీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏదన్నది పార్లమెంట్ రికార్డుల్లో స్పష్టంగా ఉండేలా కేంద్రం ద్వారా తదుపరి చర్యలు తీసుకోనున్నారు.

**అమరావతికి రూ. 15 వేల కోట్ల సాయం ..**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుంచి రూ.15 వేలకోట్లు, హడ్కో ద్వారా మరో రూ.11 వేలకోట్లు సమకూరుస్తున్నామని

2 లో



## 60 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు కొనుగోలు చేసిన భారత్..

**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురుకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. బ్రెంట్ క్రూడాయిల్ ధర భారీగా పెరిగింది. దేశంలో ఇంధన సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కేంద్రం తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రష్యా నుంచి భారీగా ముడి చమురును కొనుగోలు చేస్తోంది. తాజాగా రష్యా నుంచి 60 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్టు 'బ్లూమ్‌బర్గ్' తన కథనంలో పేర్కొంది ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లోని బ్రెంట్ క్రూడాయిల్ ధర కంటే, బ్యారెల్‌కు 5-15 డాలర్లు అధికంగా చెల్లించి మరీ భారత రిఫైనరీలు ఈ కొనుగోళ్లు జరిపినట్టు సమాచారం. ఫిబ్రవరిలో రష్యా నుంచి కొనుగోలు చేసిన ముడి చమురుతో పోల్చుకుంటే ఈ

2 లో



## రామ్‌చరణ్‌కు గాయం..

### త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన డిప్యూటీ సీఎం పవన్..

**అమరావతి, మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా షూటింగ్ సందర్భంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఓ యాక్షన్ సీన్‌ను చిత్రీకరిస్తున్న సమయంలో చరణ్ కంటికి స్వల్ప గాయం అయింది. ఈ సంఘటనపై పెద్ది సినిమా టీం స్పందించింది. అది పెద్ద ప్రమాదం కాదని, చిన్నపాటి గాయం మాత్రమేనని వెల్లడించింది. వైద్యుల సూచన మేరకు రామ్‌చరణ్ రెండు రోజుల పాటు విశ్రాంతి తీసుకుంటున్నారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం పూర్తిగా కుదుటగా ఉందని తెలిపింది. అతి త్వరలోనే చరణ్ సినిమా షూటింగ్‌లో పాల్గొనే అవకాశముందని పేర్కొంది.గాయం నుంచి రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలి

రామ్‌చరణ్ కంటికి గాయం అవటంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. 'అగ్రశ్రేణి యువ కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమా చిత్రీకరణ సమయంలో గాయపడ్డారని తెలిసింది. రామ్‌చరణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అని పవన్ పేర్కొన్నారు.

పెద్ది సినిమాపై భారీ అంచనాలు..

రామ్‌చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న 'పెద్ది' సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఉప్పెన సినిమా దర్శకుడు బుచ్చిబాబు సాన ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన పాటలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి స్పందన వచ్చింది. చికిరి చికిరి పాట సోషల్ మీడియా సెన్సేషన్‌గా నిలిచింది. దాదాపు 300 కోట్ల రూపాయల బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా ఏప్రిల్ నెలలో ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. మెగా ఫ్యాన్స్ ఈ సినిమాపైనే ఆశలు పెట్టుకున్నారు. ఈ సినిమా ఇండస్ట్రీ రికార్డులు తిరగరాయాలని భావిస్తున్నారు.

## కష్టపడి పని చేసేవారికి అవకాశాలు పుష్కలం: నారా భువనేశ్వరి




**ఇంటర్నెట్ డెస్క్:** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని ఓ డిగ్రీ కాలేజీలో నిర్వహించిన జాబ్‌మేళాలో సీఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు జాబ్‌మేళా నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా ఆమె అన్నారు. విద్యార్థులు వినూత్నంగా ఆలోచించాలని, భవిష్యత్తుపై స్పష్టత ఉండాలని సూచించారు. యువత స్వశక్తితో ఎదగాలన్న ఆమె.. కష్టాన్ని నమ్ముకోవాలని, తద్వారా ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని చెప్పారు. 'నాడు విజన్ 2020.. నేడు విజన్ 2047. ఈ లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారు. ఒక నాయకుడిని నమ్మి ఓటేస్తే ఏం జరిగిందో గత ఐదేళ్లలో మనం చూశాం. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట తప్పరు. ఓట్ల కోసం హామీలు ఇవ్వరు. ప్రజల కోసం నిలబడతారు. నేను ఏమి చేయగలనో అదే హామీ ఇస్తానని చంద్రబాబు నాతో ఎల్లప్పుడూ చెబుతూ ఉంటారు. ప్రజలకు ఇచ్చినమాట ప్రకారం రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నారు' అని భువనేశ్వరి పేర్కొన్నారు. ఇక

2 లో

## విజయవాడ ఉగ్ర లింక్ కేసులో మరొకరి అరెస్ట్



**అమరావతి, మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విజయవాడ ఉగ్ర లింకుల కేసులో మరొకరు అరెస్ట య్యారు. హైదరాబాద్ చంచల్‌గుడాకు చెందిన సయిూదా బేగం అనే మహిళను కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం సయిూదా బేగంను టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించి.. విచారిస్తున్నారు. ఫారిన్ హ్యాండ్లర్ అల్ హకీమ్ షకూర్ ద్వారా సోహైల్ బేగ్, షరీఫ్, డానిష్‌లు తీవ్రవాద సంస్థల వైపు వెళ్ళేలా ప్రోత్సహించడంలో సయిూదా బేగం కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు.మరోవైపు ఈ ఉగ్ర లింకుల కేసులో నిందితులు మహ్మద్ రెహ్మతుల్లా, మీర్జా సోహెల్, మహ్మద్ డానిష్‌లను మంగళవారం విజయవాడలోని సీఎంఎం కోర్టులో పోలీసులు హాజరుపరిచారు. వారికి ఏప్రిల్ 6 వరకు రిమాండ్ విధించారు. అనంతరం వారిని విజయవాడలోని జైలుకు తరలించారు. పాకిస్థాన్‌లోని హ్యాండ్లర్లతో సంబంధాలు ఏర్పరచుకొని సామాజిక మాధ్యమాల ద్వారా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఈ ముగ్గురిని విజయవాడ టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేసి.. వివిధ సెక్షన్ల కింద వారిపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్‌తోపాటు పలు సామాజిక మాధ్యమాల ద్వారా యువతను ఉగ్రవాదం భావజాలం వైపు ఆకర్షిస్తున్నట్లు గుర్తించారు. అలాగే ఉగ్రవాద చేరికలు, జిహాదీ కార్యకలాపాల కోసం అవసరమైన నిధులు వీరికి పాకిస్థాన్ హ్యాండ్లర్లు సమకూరుస్తున్నట్లు నిఘా వర్గాల వద్ద సమాచారం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా.. దేశంలోని వివిధ ప్రాంతాల్లోని యువకులతో వీరు గ్రూప్‌లను ఏర్పాటు చేసి.. అందులో ఉగ్రవాద భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ.. ఉగ్రదాడులకు వారిని సన్నద్ధమయ్యేలా పురిగొల్పుతున్నట్లు విచారణలో వెల్లడైంది. అరెస్టయిన వీరందరిని లోతుగా విచారిస్తున్నారు.

## ఐకానిక్ టవర్ల నిర్మాణం పనులు వేగవంతం: మంత్రి నారాయణ



**అమరావతి, మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాజధాని అమరావతిలో రాష్ట్ర స్థాయి అధికారులంతా ఒకేచోట ఉండేలా సెక్రటేరియట్‌కు ఐకానిక్ టవర్లు డిజైన్ చేశామని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. ఈ ఐదు టవర్ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన వివరించారు. అత్యాధునిక డయాగ్రిడ్ టెక్నాలజీతో వీటి నిర్మాణం జరుగుతోందన్నారు. బుధవారం రాజధానిలో నిర్మిస్తున్న హెచ్ఓడీ టవర్ -3 కార్నర్ నోడ్ అమర్చే పనులకు మంత్రి నారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. గత ఏడాది వర్షాలు అధికంగా

2 లో

## పీఎన్‌జీ తిరస్కరిస్తే ఎల్‌పీజీ సరఫరా కట్: కేంద్రం




**ఇంటర్నెట్ డెస్క్:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ కొరతను అధిగమించడం సహా గ్యాస్ పంపిణీ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పైప్డ్ న్యాచురల్ గ్యాస్(పీఎన్‌జీ) సరఫరా అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో వెంటనే దానికి మారాలని ఆయా

2 లో




## వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం నాకు లేదు: వైఎస్ షర్మిల

**కడప: మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి వెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో

2 లో

## కష్టపడి పని చేసేవారికి అవకాశాలు పుష్కలం: నారా భువనేశ్వరి

తాను గృహిణిగా ఉంటూనే హెరిటేజ్ బాధ్యతలను సవాల్‌గా స్వీకరించానని భువనేశ్వరి చెప్పుకొచ్చారు. 'జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి. ప్రతిదానికీ అసంతృప్తికి లోనుకాకూడదు. కష్టపడి పనిచేస్తే ఎన్నో అవకాశాలు వస్తాయి. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను చదివిస్తారు. మంచి ప్రయోజకులు కావాలని, భవిష్యత్తు బావుండాలని తాపత్రయపడతారు. పిల్లలు జీవితంలో ఉన్నతంగా స్థిరపడితే ముందుగా సంతోషించేది తల్లిదండ్రులే. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటంతో నా కుమారుడు లోకేశ్ పెంపకం, చదువు బాధ్యతలు నేనే చూసుకున్నాను. ఏది మంచి, ఏది చెడు అనేది చెప్పి పెంచాను' అని సీఎం సతీమణి తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు.

## పీఎన్‌జీ తిరస్కరిస్తే ఎల్‌పీజీ సరఫరా కట్: కేంద్రం

వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్(ఎల్‌పీజీ) సరఫరాను నిలిపివేస్తామని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఉత్తర్వులిచ్చింది. దేశంలో పీఎన్‌జీని ప్రోత్సహించే దిశగా ముందడుగు వేస్తున్న కేంద్రం.. ఈ మేరకు 3 నెలల గడువు నిర్దేశిస్తూ ఆదేశాలు జారీచేసింది. పీఎన్‌జీ సౌకర్యం అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని ఎల్‌పీజీ సిలిండర్లను మౌలిక సదుపాయాలు లేని ఏరియాలకు మళ్లించడమే ఈ చర్య ప్రధాన ఉద్దేశమని కేంద్రం స్పష్టం చేసింది. పీఎన్‌జీకి మారడం వల్ల రీఫిల్ బుక్‌చేసే అవసరముండదు. దీంతోపాటు నిరంతర గ్యాస్ సరఫరా అందుబాటులో ఉంటుంది. అయితే.. పీఎన్‌జీ సరఫరాలో సాంకేతిక సమస్యలు, ఇంటికి పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడం అసాధ్యమైన సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుంది. కానీ.. దానికి పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి నిరభ్యంతర పత్రం(నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) తప్పనిసరి.

ఈ మేరకు పీఎన్‌జీ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు పలు చర్యలు చేపట్టింది కేంద్రం. పైప్డ్ గ్యాస్ లైన్‌కు నిర్ణీత గడువులోగా అధికారులు అనుమతులు మంజూరు చేయాలి. నిర్దేశించిన ఫీజుకంటే ఎక్కువ వసూలు చేయకూడదు. హౌసింగ్ సొసైటీలు లేదా భూయజమానులు కూడా పైపులైన్ సరఫరాకు ఎలాంటి ఆటంకాలు కలిగించరాదు. అలాంటి సందర్భాలేమైనా తలెత్తితే ఆ ప్రాంతానికి ఎల్‌పీజీ సరఫరాను నిలిపివేయడం సహా సంబంధిత వ్యక్తులపై అధికారులు చర్యలు తీసుకునేందుకు వీలుంటుందని ఉత్తర్వుల్లో పేర్కొంది ప్రభుత్వం. వీటి అమలును పర్యవేక్షించడం సహా సమ్మతిని నిర్ధారించేందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డ్(పీఎన్‌జీఆర్‌బీ) నోడల్ అథారిటీకి బాధ్యతలు అప్పగించింది.

## ఐకానిక్ టవర్ల నిర్మాణం పనులు వేగవంతం: మంత్రి నారాయణ

కురవడంతో 4 నెలల పాటు ఈ పనులకు ఆటంకం కలిగిందని పేర్కొన్నారు.ఐకానిక్ భవనాలు, ప్రజాప్రతినిధులు, అధికారుల నివాసాలు, మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి నారాయణ వివరించారు. అమరావతి నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఫైనాన్స్ మోడల్ ఇచ్చారని చెప్పారు. ప్రజలు చెల్లించే పన్నుల నుంచి ఒక్క రూపాయి కూడా రాజధాని అమరావతికి ఖర్చు పెట్టడం లేదని పేర్కొన్నారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ కొంతమంది అమరావతిపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలో సోమవారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్షించారన్నారు. ప్రస్తుతం ఈ ప్రమాద ఘటనపై విచారణ జరుగుతోందని తెలిపారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఈ పని చేస్తే.. ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఐసీఎల్ ఎండీ శ్రీనివాస్‌తో పాటు ఇంజనీర్లు పాల్గొన్నారు.




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** వినుకొండ మండలం నందు పట్టణ మాకు శివారు మార్కాపురం రోడ్డులో పసుపులేరు బ్రిడ్జి దగ్గర గల పాడుబడిన గృహం నందు వ్యభిచారం నిర్వహిస్తున్నటువంటి ముగ్గురు మగవారిని ఆరుగురు ఆడవారిని వినుకొండ పోలీసు వారు అదుపులోనికి తీసుకొని ఆడవారిని సదరన్ హౌస్ కు మగవారిని జె ఎఫ్ సి ఎం కోర్టు, వినుకొండ వారి ముందు హాజరు పరచగా రిమాండ్ విధించడం అయినది

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ విమర్శలు

కూటమి ప్రభుత్వం ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను వేధిస్తోందని, నిఘా వ్యవస్థలను నిర్వీర్యం చేసిందని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆరోపించారు. బుధవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎస్ జవహర్ రెడ్డి నెల్లూరు వెళ్లకపోయినా, ఆయన ఐఏఎస్ అధికారులతో సమావేశం అయ్యారని వచ్చిన అబద్ధపు వార్తను ఆధారంగా చేసుకుని నీలకంఠారెడ్డి లాంటి అధికారులను బదిలీ చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అధికారులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఇది చంద్రబాబు పాలనా వైఫల్యానికి, చేతగానితనానికి అద్దం పడుతోందని విమర్శించారు.

## 60 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు కొనుగోలు చేసిన భారత్..

కొనుగోళ్లు దాదాపు రెట్టింపు కావడం గమనార్హం. హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసి ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగించిన నేపథ్యంలో.. రష్యా క్రూడాయిల్‌పై అమెరికా ఆంక్షలు సడలించింది. దీంతోనే భారత్ రిఫైనరీలు ఇంత భారీ స్థాయిలో కొనుగోళ్లు జరిపాయి హోర్ముజ్ జలసంధి దగ్గర నౌకల ప్రయాణానికి అంతరాయం కొనసాగినంత కాలం రష్యా ముడి చమురుపై ఆంక్షల సడలింపును అమెరికా పొడిగించే అవకాశం కనిపిస్తోందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే సముద్రంలో ఉన్న ఇరాన్ చమురుపై కూడా ఆమెరికా ఆంక్షలు ఎత్తేసింది. ఆ చమురును కూడా భారత రిఫైనరీలు కొనుగోలు చేసినట్టు వార్తలు వచ్చాయి.

## వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం నాకు లేదు: వైఎస్ షర్మిల

పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు.విజయమ్మ లేఖ వచ్చిన తరువాత కూడా తమపై విమర్శలు కొనసాగుతుండటంతోనే మొరగడం కుక్కల నైజం అన్నానని వివరించారు. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు.


## చంద్రబాబుకు స్వాగతం ఎమ్మెల్యే ప్రవీణ్



**క్రీమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు నియోజకవర్గం :** బుధవారం పొన్నూరు శాసనసభ్యులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కి హెలిపాడ్ వద్ద స్వాగతం పలికిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

## ధూళిపాళ్ల కుమార్తెకు ఆశీర్వాదాలు అందించిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బుధవారం పొన్నూరు శాసనసభ్యులు, సగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ . ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## లోకేష్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బుధవారం పొన్నూరు శాసనసభ్యులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకకు విచ్చేసిన నారా లోకేష్ కి స్వాగతం పలికిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్.

## రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బుధవారం పొన్నూరు శాసనసభ్యులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకకు విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని, రాజ్యసభ సభ్యులు వేమ్ నరేందర్ రెడ్డి ని ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

## 28న అసెంబ్లీ సమావేశం.. అమరావతిని రాజధానిగా ప్రకటిస్తూ తీర్మానం..



మంత్రి నారాయణ వెల్లడించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతితో అసెంబ్లీ, హైకోర్టు, ఐదు టవర్ల ఐకానిక్ భవనాలను నిర్మిస్తున్నా మన్నారు. అసెంబ్లీ 250 మీటర్ల ఎత్తులో ఉంటుందని, ప్రజలు పైకి వెళ్లి నగరం మొత్తాన్ని చూడవచ్చని తెలిపారు.

క్రైమ్ కౌంటర్ గుంటూరు

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో...

## ఉచిత అంబలి కేంద్రం - చలివేంద్రంతో ప్రయాణికులకు ఎంతో మేలు..

*ఉచిత అంబలి కేంద్రాన్ని కూడా రాజకీయ దురుద్దేశంతో అధికారుల సహాయంతో తొలగించాలని ఒత్తిడి తేవడానికి ఖండిస్తున్నాం.*




**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి కల్వకుర్తి:–** కల్వకుర్తి మున్సిపాలిటీ పట్టణంలోని ప్రయాణికుల ప్రాంగణం (బస్ స్టాప్) లో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మరియు ఆర్యవైశ్య సంఘం తరపున ప్రతిరోజు వివిధ పట్టణాలు,పల్లెల నుండు వచ్చే ప్రయాణికుల కోసం ఉచిత అంబలి కేంద్రం మరియు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఎంతోమంది ప్రయాణికులకు, ప్రజలకు ఇది ఒక ఆసరాగా మారింది అని దారమోని గణేష్ తెలిపారు.
కానీ ఈ అంబలి కేంద్రాన్ని కూడా కొందరు రాజకీయ దురుద్దేశంతో రాజకీయం చేయాలని చూడటం కొంత బాధని కలిగిస్తుందని ఆర్టీసీ అధికారుల పైన రాజకీయ నాయకులు అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తేవడం వల్ల అంబలి కేంద్రాన్ని బస్టాండు ప్రాంగణం నుంచి తరలించాలని ఆర్టీసీ అధికారులు అంబలి కేంద్రం నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థ నాయకులపైన ప్రతి రోజు ఒత్తిడి తెస్తుండడం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనివాసులు తెలియజేశారు. ప్రయాణికుల ప్రాంగణంలో ప్రయాణికులకు కొంత ఆసరాగా ఉపశమనం ఇస్తుందని సేవాభావంతో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు కానీ, ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు ఆశించకుండా కేవలం ఈ మూడు నెలల వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఉప్పల వెంకటేష్ ఉచితంగా అంబలి కేంద్రం మరియు మంచినీటి సౌకర్యం కల్పిస్తుంటే కొందరి ఓర్వలేని నాయకుల ప్రలోభాలకు అధికారులు బెదిరిపోయి అంబలి కేంద్రం తరలించకుంటే చట్టపరమైన కేసులు పెడతామని ఒత్తిడి తేవడం సమంజసం కాదని ధారమోని గణేష్ ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధం ప్రసాద్, దాచేపల్లి శ్రీనువాసులు, శ్రీధర్,రామస్వామి, పూరి రమేష్ , ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరపున దారమోని గణేష్ , కృష్ణ, కంఠం రవి, గుండ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పుకార్లు నమ్మొద్దు.. ఇంధన కొరత లేదు

### 60 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి
### అనవసరంగా ఫుల్ ట్యాంకులు చేయించవద్దు
### నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
### హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్:–** నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ స్పష్టం చేశారు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన వెల్లడించారు.
ఇంధన సరఫరాపై తలెత్తిన అపోహల నేపథ్యంలో బుధవారం టీజీసీసీసీలో జిల్లా కలెక్టర్ హరిచందన, ఐఏఎస్, అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ఐపీఎస్, జాయింట్ సీపీ శ్వేత, ఐపీఎస్ మరియు సివిల్ సప్లై అధికారులతో కలిసి ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా సీపీ సజ్జనర్ మాట్లాడుతూ.. ఆయిల్ కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, నగరవ్యాప్తంగా సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకులకు వచ్చి వాహనాలకు ఫుల్ ట్యాంకులు చేయించుకోవడం వల్ల అకస్మాత్తుగా డిమాండ్ పెరిగి, కొన్ని చోట్ల తాత్కాలికంగా నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయని, దీనిని కొరతగా భావించవద్దని కోరారు.
తప్పుడు ప్రచారాల వల్ల హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 22న 3,024 కిలోలీటర్ల ఇంధనం అమ్ముడవగా, 23న ఆ సంఖ్య రెట్టింపై 6,400 కిలోలీటర్లకు చేరుకుందని, జనం భయాందోళన చెందడం వల్లే అమ్మకాలు ఈ స్థాయిలో పెరిగాయని తెలిపారు. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లు, డబ్బాల్లో లూజ్ పెట్రోల్ లేదా డీజిల్ విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేసే వారిపై నిఘా ఉంచామని, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలోని 240 పెట్రోల్ బంకుల్లో పరిస్థితిని సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వివరించారు.
హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన మాట్లాడుతూ.. ఆయిల్ సంస్థలు, సివిల్ సప్లై అధికారులతో పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకంగా కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లా పరిధిలోని 186 బంకుల్లో ఇంధన సరఫరా సజావుగా సాగుతోందని, ప్రజలు అనవసర ఆందోళనతో బంకుల వద్ద రద్దీ పెంచవద్దని కోరారు.

# విగ్రహా ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న జూనియర్ కోడెలా





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** చిలకలూరిపేట నియోజకవర్గంలోని చిలకలూరిపేట రూరల్ మండలం, కావూరి గ్రామంలో శిరిడీ సాయి బాబా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బుధవారం పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం . భక్తి, సేవ, సానుకూలతతో నిండిన ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి తన సహకారం అందించిన శివరాంకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## నరసరావుపేట నూతన ఆర్డీవోగా పి.బాలకృష్ణ.

**క్రైమ్ కౌంటర్ :నరసరావుపేట–**నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ నూతన అధికారిగా పి.బాలకృష్ణ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, ఇతర రెవెన్యూ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేస్తానని రెవిన్యూ పరిధిలోని ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రెవెన్యూ యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు,రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.



## దూళిపాళ్ల కుమార్తె వివాహానికి చంద్రబాబుతో కలిసి హాజరైన ప్రవీణ్





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బుధవారం పొన్నూరు శాసనసభ్యులు, సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ .

## ధూళిపాళ్ల కుమార్తెకు కొమ్మలపాటి ఆశీర్వాదాలు



**క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గుంటూరు పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ లో జరిగిన పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై, నూతన వధూవరులును ఆశీర్వదించిన పల్నాడు జిల్లా తెదేపా మాజీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ .

## ప్రజలలోనే జూనియర్ కోడెల





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ళ మండలం, పలుదేవర్లపాడు గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో బుధవారం పాల్గొన్నారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం .భక్తి, నమ్మకం, సేవల సమన్వయంతో గ్రామ అభివృద్ధి పట్ల సంకల్పాన్ని మరోసారి వెల్లడించిన వేడుక అని తెలిపారు .

## హనుమంతరావును పరామర్శించిన కొమ్మాలపాటి



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** గుంటూరు నగరంలో గార్డెన్స్ నందు నూతలపాటి హనుమంత రావు అమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా బుధవారం వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులునూ పరామర్శించిన కొమ్మాలపాటి శ్రీధర్ .

## నరసరావుపేట సబ్ జైలు ను సందర్శించి జైలులో వసతులు, ఆహార నాణ్యతను పరిశీలించిన జూనియర్ సివిల్ జడ్జి ఎ.సలోమి.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు గుంటూరు 4వ అదనపు జిల్లా న్యాయాధికారి ఆర్.శరత్ బాబు ఆదేశాల మేరకు బుధవారం నరసరావుపేట ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ.సలోమి స్థానిక సబ్ జైలును సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె జైలు ఆవరణను పర్యవేక్షించి రిమాండ్ ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. జైలులోని వంటశాల పరిసరాలను తనిఖీ చేసి ఖైదీలకు సరఫరా అవుతున్న ఆహార నాణ్యతను స్వయంగా పరిశీలించారు.అనంతరం ఖైదీలకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకొని వారికి ఉన్న హక్కులు మరియు ఉచిత న్యాయ సహాయం అందే తీరును వివరించారు.జైలులోని ఫిర్యాదుల పెట్టెను కూడా ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ సురభి అంజయ్య, ప్యానెల్ న్యాయవాదులు ఎం.హరీష్ కుమార్,అచ్చి ఏడుకొండలు మరియు జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికల వసతి గృహాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.మధుస్వామి.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –జాతీయ,రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాల మేరకు నెలవారీ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రధాన సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.మధుస్వామి బుధవారం పట్టణంలోని 'ఆనంద నిలయం' బాలికల వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని పరిసరాలను పరిశీలించి, బాలికలకు అందుతున్న ఆహార నాణ్యత,వసతి సౌకర్యాలు మరియు ఇతర ప్రాథమిక అవసరాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థినులతో వారికి అవసరమయ్యే ఉచిత న్యాయ సహాయం పొందే విధానాన్ని వివరించారు.ఏదైనా సమస్య లేదా అవసరం ఉంటే వెంటనే స్థానిక మండల న్యాయ సేవా అధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. విద్యార్థినులు సోషల్ మీడియా వంటి వ్యాపకాలకు దూరంగా ఉంటూ,క్రమశిక్షణతో,అకుంఠిత దీక్షతో శ్రమించి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆయన విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మొదటి పట్టణ ఎస్సై అరుణ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎటువంటి దుర్వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా కేవలం చదువుపైనే దృష్టి సారించాలని తెలిపారు.ఆపద సమయంలో ఆదుకునే హెల్ప్ లైన్ నంబర్ల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్ జయప్రద, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ కమిటీలను పటిష్టం చేద్దాం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** బుధవారం క్రోసూరు మండలం బయ్యవరం సచివాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమస్త సిబ్బంది తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు .కమిటీలు పటిష్టంగా పనిచేయాలన్నారు. బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలలు, పిల్లలపై పని భారం వద్దే వద్దన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడ్ షెఫర్డ్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి బాలల హక్కులు కాపాడాలి ఇద్దరి సమన్వయంతో బాల్య వివాహాలు గాని బాల కార్మిక వ్యవస్థను గాని నిర్మూలించవచ్చు అన్నారు . అమరావతి పెదకూరపాడు క్రోసూరు తాడికొండ మండలాల్లో గ్రామస్థాయిలో బాల పార్లమెంట్ ఏర్పాటు చేసి పిల్లలకు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు బాలల సంఘాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఎలక్షన్ జరిపించి మినిస్టర్స్ గా ఎన్నుకొని వారి చేత ఆ పార్లమెంటును సక్రమంగా జరిగే విధంగా వాళ్లకు కావాల్సిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ముందుకు నడిపించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అనే విధంగా ఒక పార్లమెంట్ ని ఏర్పాటుచేసి వారి భవిష్యత్తుకి ఒక దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు అందుకే ఈ బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలందరూ బడికి వెళ్లే విధంగా బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా ఈ కమిటీలు ఉపయోగపడుతున్నాయి అన్నారు .ఈ కార్యక్రమంలో , మహిళా పోలీస్ నాగశౌరీలు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలించడం కోసం సహజమైనంతవరకు ప్రయత్నం చేస్తున్నాం ఇంకా గ్రామ పెద్దలు తల్లిదండ్రులు సహకరిస్తే బాల్యవివాహాలు బయ్యవరం గ్రామంలో జరగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , గ్రామ పెద్దలు కోటేశ్వరావు , మోహన్ రావు,అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ కమిటీ సభ్యులు. పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త వైఎస్ జగన్




**క్రైమ్ కౌంటర్ న్యూస్...** నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త అని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. యుద్ధం పేరు చెప్పి నిత్యవసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచుతున్నారని చంద్రబాబుపై విమర్శలు గుప్పించారు.

బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ నేతలతో వైఎస్ భేటీ అయ్యారు. ఈ భేటీలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, అద్దంకి నియోజకవర్గ ఇంఛార్జి డా.అశోక్ కుమార్‌తో పాటు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడారు. 'యుద్ధం పేరు చెప్పి వంటనూనె ధరలు లీటర్‌కు రూ.40 వరకు పెంచేశారు. పప్పుల ధర కిలోకి రూ.15లకు పైగా పెంచేశారు. బ్లాక్‌లో సిలిండర్లను రూ.2 వేలకు, రూ.3వేలకు అమ్ముతున్నారు. ఇప్పుడు కిరోసిన్ ఇస్తామంటున్నాడు. ఇప్పుడు కొత్తగా కిరోసిన్ స్టౌవ్‌లు కొనుక్కోవాలా?. మొక్కజొన్న, కోకో, శెనగ, అరటి, టమోటా పంటలకు ధర లేదు.

చంద్రబాబు మాటలు కోటలు దాటుతున్నాయి. క్రెడిట్ దోపిడీ చేస్తున్నాడు.ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వ్యవహారంలోనూ చంద్రబాబుది క్రెడిట్ దోపిడీ చేస్తున్నారు. 2022లో దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్ నాతో సమావేశమయ్యారు. రూ.4,800 కోట్లు గ్రీన్‌కోలో పెట్టుబడులు పెట్టారు. ఎస్ఆర్ స్టీల్‌ను కొనుగోలు చేసి మన హయాంలో వేయికోట్లు పెట్టుబడులు మన హయాంలో పెట్టారు. కొత్త స్టీల్ ప్లాంట్ పెడతామంటే మనమే ఆహ్వానించాం. మా హయాంలోనే కాకినాడ, మూలపేట, నక్కపల్లిలో భూములు చూపించాం. ఎన్నికలకు ముందు వచ్చి నక్కపల్లిని ఎంపిక చేసుకున్నారు. తనని చూసి స్టీల్‌ప్లాంట్ వచ్చినట్లు బాబు బిల్డప్ ఇస్తున్నారు. గూగుల్ విషయంలోనూ ఇలాగే క్రెడిట్ దోపిడి చేస్తున్నారు. 2023లో బల్క్ డ్రగ్ పార్క్ తీసుకు వచ్చాం. ఎక్కువ ల్యాండ్ కావాలని సంక్షోభం సృష్టించారు. దీనివల్ల బల్క్ డ్రగ్ పార్క్ తిరోగమనంలో ఉంది. మన హయాంలో 3 పోర్టులు ప్రభుత్వ రంగ పోర్టులు తీసుకు వచ్చాం. రెండేళ్లు గడిచినా పోర్టుల్లో పనులు ముందుకు సాగడం లేదు. పోర్టులకు చుట్టుపక్కల మళ్లీ భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్నారు.

కష్టపడే కార్యకర్తలకు పెద్దపీట

నియోజకవర్గాల పునర్విభజన ఒక శుభవార్త. మహిళలకు రిజర్వేషన్లు వస్తున్నాయి. మన పాలనలో మహిళలకు పెద్దపీట వేశాం. పదవుల్లో, కాంట్రాక్టు పనుల్లో మనం మహిళలకు రిజర్వేషన్లు ఇచ్చాం.ఇప్పుడు మహిళలకు చట్టసభల్లో మరిన్ని సీట్లు రాబోతున్నాయి. సీట్లు పెరగడం వల్ల మన కార్యకర్తలు నాయకులుగా ఎదుగుతారు. పార్టీలో పటిమ చూపించే వారికి, కష్టపడే వారికి పెద్దపీట వేస్తాం. జగన్ 2.ాలో కార్యకర్తలకు పెద్దపీట' ఉంటుందని స్పష్టం చేశారు....

# పశువులకు స్వయంగా టీకాలు వేసిన ఎమ్మెల్యే.



**క్రైమ్ కౌంటర్ : రొంపిచర్ల –** నర్సరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరోసారి తన సేవా దృక్పథాన్ని, రైతుల పట్ల ఉన్న మక్కువను చాటుకున్నారు. రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ పశువ్యాధి నియంత్రణ కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా నివారణ టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన స్వయంగా ప్రారంభించి క్షేత్రస్థాయిలో పశువుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గాలికుంటు వ్యాధి వల్ల కలిగే నష్టాలు మరియు టీకాల వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు సుదీర్ఘంగా వివరించారు. గాలికుంటు వ్యాధి సోకడం వల్ల పశువులు తీవ్ర అస్వస్థతకు గురై నీరసిస్తాయని దీనివల్ల పాల దిగుబడి గణనీయంగా తగ్గిపోయి తద్వారా పాడి రైతులు కోలుకోలేని ఆర్థిక నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.అందుకే ముందస్తుగా వ్యాక్సిన్ వేయించడం ద్వారా ఈ నష్టాలను అడ్డుకోవచ్చుఅని ఆయన పశు యజమానులకు,రైతు లకు వివరించారు.వ్యాధి సోకిన తర్వాత వేలాది రూపాయలు మందులకు ఖర్చు చేసే కంటే ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలను వేయించడం ద్వారా పశువుల ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా, ఆరోగ్యవంతమైన పశుసంపదను పెంపొందించుకోవచ్చని సూచించారు.వ్యాధి సోకిన తర్వాత చికిత్స కంటే వ్యాధి రాకుండా అడ్డుకోవడమే విజ్ఞత అని ఆయన రైతులకు దిశానిర్దేశం చేశారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా స్వయంగా గ్రామాలకు వచ్చి పశువుల ఆరోగ్య కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఎమ్మెల్యే అరవిందబాబు రాకతో మండల రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని ఏ ఒక్క పశువు మిగలకుండా అన్ని పశువులకు టీకాలు వేయించేలా చర్యలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు,స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి స్వల్ప అస్వస్థత

**మార్చి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు: ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనారోగ్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆయన తమిళనాడులోని రాయ వేలూరు సీఎంసీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గత నాలుగు రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో ఆయనకు చికిత్స కొనసాగుతోంది.కొంతకాలంగా న్యూరో సంబంధిత సమస్యతో బాధపడుతున్న కోటంరెడ్డి ఇటీవల కేరళలో ఆయుర్వేద చికిత్స కూడా తీసుకున్నట్లు సమాచారం. అయితే సమస్య పూర్తిగా తగ్గకపోవడంతో మళ్లీ చికిత్స కోసం సీఎంసీ ఆసుపత్రిని ఆశ్రయించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. అయితే పూర్తిగా కోలుకోవడానికి ఇంకా కొంత సమయం పట్టే అవకాశముందని, మరో వారం రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉండాలని వైద్యులు సూచించినట్లు సమాచారం. ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.



# క్రైమ్ కౌంటర్ ప్రకాశం

గురువారం 26 మార్చి 2026


## లాభ సాటి వ్యవసాయాన్ని చేపట్టాలి! ఏవో శేషారెడ్డి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని శాఖవరం రైతుసేవ కేంద్రం లో మట్టి పరీక్షల ఉపయోగాలు  సమగ్ర పోషకాల యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమశీ బుధవారం జరిగింది. ఆత్మ ప్రకాశం జిల్లా  సౌజన్యం తో మండల వ్యవసాయ అధికారి కె వి శేషారెడ్డి  నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులను ఉద్దేశిస్తూ గ్రామం లోని రైతులు సాగు యాజమాన్య పద్ధతులలో మెళుకువలను  తెలుసుకొని లాభసాటి వ్యవసాయం చేయాలనీ కోరారు. సబ్  డివిజన్ టెక్నికల్ వ్యవసాయ అధికారి జి మధు స్థానిక రైతు పొలం లో నమూనా మట్టి సేకరణ  ఎలా చేయాలో చేసి చూపించారు. యూరియా వినియోగం తగ్గించి సేంద్రియ వ్యవసాయము నకు మారాలని చెప్పారు  కార్యక్రమము లో  మండల వ్యవసాయ సిబ్బంది  ఆత్మ సిబ్బంది  వీరాంజనేయ కేశవ్ , గ్రామ నాయకులూ వెంకట్రావు  గ్రామ రైతులు పాల్గొన్నారు.

## గాలిగోపురానికు శంకుస్థాపన ఎం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి




**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**బోగోలు మండలం లోని కొండ బిట్రగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పడమర గాలిగోపురంనిర్మించనున్నారు. ఇందులో భాగంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు.ముందుగా శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలను చేశారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మరో తిరుమలగా కొండ బిట్రగుంట బిలకూట క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.


## సాస్రోక్తంగాజరిగిన ఒంగోలు శ్రీ విఘ్నేశ్వర కూచిపూడి నాట్యాలయంలో గజ్జ పూజ



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**.శ్రీ విఙ్ణేశ్వర కూచిపూడి నాట్యాలయం ఒంగోలులో కూచిపూడి నేర్చుకుంటున్న  బిల్య నాథ్ కు గజ్జ పూజ కార్యక్రమం బుధవారం జరిగింది.నాట్య గురువు కే లక్ష్మి పర్యవేక్షణలోబిల్వనాద్ పూజా కార్యక్రమంను చేపట్టారు.భక్తిశ్రద్ధలతో స్వామినిపూజించారు. గజ్జ పూజ జరిగిన వారికి నాట్య ప్రదర్శనకు అర్హత లభిస్తుందని  ఆమె పేర్కొన్నారు. కూచిపూడి నేర్చుకోవాలని ఆసక్తి కలిగిన వారు 7780698718 నెంబర్ను సంప్రదించాలని కోరారు. మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విలువలు నేర్పే విధంగా కూచిపూడి నాట్యం నేర్చుకునే వారికి గజ్జ పూజ ఎంతో భక్తి భావంతో జరుగుతాయని అన్నారు ప్రతి ఒక్కరూ బిల్యనాథ్ ని ఆశీర్వదించాలని ఆమె తెలిపారు.

## ప్యానల్ స్పీకర్ గా ఒంగోలు ఎంపీ మాగుంట




**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,**పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి  ప్యానల్ స్పీకర్ గా వ్యవహరించి బుధవారం జరిగిన పార్లమెంటు సమావేశాలను నిర్వహించారు. సీనియర్ పార్లమెంటేరియన్ అయిన మాగుంట ప్యానల్ స్పీకర్ గా వ్యవహరించడం ఇదే మొదటిసారి.  సమావేశాలను సజావు గా నడిపించారు.

## ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహ వేడుకలకు ఎమ్మెల్యేఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,**తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహ వేడుక గుంటూరులోని శ్రీకన్వెన్షన్ లో బుధవారం జరిగింది. కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు  హాజరై, వధూవరులను నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్ లను ఆశీర్వదించారు.

## హెల్మెట్‌తో కొట్టి, కత్తితో పొడిచి.. అరకులో దారుణ హత్య




**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అరకులోయ,  అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయలో దారుణ ఘటన చోటు చేసుకుంది. పర్యాటకులతో ఎప్పుడూ కళకళలాడే అరకులోయలో ఓ యువకుడు దారుణ హత్యకు గురవ్వడం స్థానికంగా కలకలం రేపింది. అరకులోయలో పంచాయతీ పరిధిలో ఓ రిసార్ట్స్ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకుంది. విజయనగరం జిల్లా తెర్లాం మండలం జన్నివలస గ్రామానికి చెందిన నాగేళ్ల సురేశ్(25) అనే యువకుడు హత్యకు గురయ్యాడు. మృతుడు గతంలో అరకులోయలో ఓ రిసార్ట్‌లో పనిచేసేవాడు. ప్రస్తుతం హైదరాబాద్ లోని ప్రముఖ గోల్డ్ షాప్‌లో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం.ప్రాథమిక సమాచారం ప్రకారం.. ఈ హత్యకు గంజాయి మత్తు, ఒక యువతి విషయంలో తలెత్తిన గొడవ ప్రధాన కారణాలుగా పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితులు సురేశ్‌పై అత్యంత పాశవికంగా దాడి చేశారు. తొలుత హెల్మెట్‌తో కొట్టి, ఆపై కత్తితో పొడిచి హత్య చేసినట్లు తెలుస్తోంది. మృతుడు సురేశ్‌కు కేవలం ఎనిమిది నెలల క్రితమే వివాహం జరిగింది. ప్రస్తుతం అతని భార్య గర్భవతి. చేతికి వచ్చిన కొడుకు, పెళ్లయి ఏడాది కూడా కాకముందే ఇలా శవమై పడి ఉండటం చూసి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. సంఘటనా స్థలానికి పాడేరు డీఎస్పీ అభిషేక్ చేరుకొని వివరాలు సేకరించారు. ఇప్పటికే ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు, పాత కక్షల కోణంలో, గంజాయి ముఠాల ప్రమేయంపై దర్యాప్తు చేస్తున్నారు.





**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా ...** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మార్కాపూర్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మన కుటుంబాల్లో వాడుకున్నటువంటి బట్టలు పక్కన పెట్టినటువంటి  ప్యాంటు షర్టు ,చిన్నపిల్లలవి ,వస్త్రాలు చీరలు పంచడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి అధ్యక్షులు గుంటక సుబ్బారెడ్డి మాట్లాడుతూ“మన చుట్టూ చాలా మంది పేద కుటుంబాలు ప్రాథమిక అవసరాల కోసం కూడా కష్టపడుతూ ఉంటారు. మన ఇళ్లలో మాత్రం ఉపయోగించకుండా వదిలేసిన బట్టలు చాలానే ఉంటాయి. అవి మనకు అవసరం లేకపోయినా, ఎవరికో ఒకరికి చాలా అవసరం అవుతాయి. ఆ బట్టలను శుభ్రంగా సర్ది, పేదలకు అందించడం ద్వారా మనం వారి జీవితాల్లో చిన్న సంతోషాన్ని తీసుకురాగలుగుతాం. ఇది కేవలం దానం కాదు, మన హృదయంలోని మానవత్వాన్ని చూపించే ఒక గొప్ప సేవ.
మనకు ఉపయోగం లేని వస్తువులను వృథా చేయకుండా, అవసరమైన వారికి అందించడం మన బాధ్యత. ఒక చిన్న సహాయం కూడా వారి ముఖంలో చిరునవ్వు తీసుకురాగలదు.
అందుకే, మనం అందరం కలసి వదిలేసిన బట్టలను సేకరించి, పేద కుటుంబాలకు పంపిణీ చేద్దాం. మన సహాయం వాళ్లకు ఆశ, ఆనందం తీసుకురాగలదు.” ఈ కార్యక్రమంలో కోశాధికారి తడికమల్ల శ్రీనివాసులు, పివి కృష్ణారావు, అనుముల ఆంజనేయులు, బచ్చు సుబ్రహ్మణ్యం, ఆర్ కే జి , గోరంట్ల చిన్న వెంకట్ రెడ్డి ,కలవ భాస్కర్, ఆమంచి చంద్రశేఖర్ ,ఊటుకూ సుబ్రహ్మణ్యం మరియు మానవతా సభ్యులు పాల్గొనడం జరిగింది..

## పవన్ కల్యాణ్‌పై పిటిషన్ కొట్టివేత


### ఉపముఖ్యమంత్రి సినిమాల్లో నటించడం అనైతికం మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ పిటిషన్



**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సినిమాల్లో నటించకుండా ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను నిలువరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం తీర్పు ఇచ్చారు. పవన్ తన హరిహర వీరమల్లు సినిమా, వాణిజ్య కార్యక్రమాలను ప్రమోట్ చేసుకొనేందుకు ప్రభుత్వ నిధులు, అధికార యంత్రాంగాన్ని వినియోగించడంపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల హైకోర్టు తుది విచారణ జరిపింది. పిటిషనర్ తరఫున న్యాయవాది బి.బాలయ్య వాదనలు వినిపించారు. ఉపముఖ్యమంత్రిగా వ్యవహరిస్తూ సినిమాల్లో నటించడం అనైతికమన్నారు. హరిహరవీరమల్లు సినిమా టికెట్ ధరల పెంపు విషయంలో చట్టనిబంధనలు అనుసరించలేదని, వాణిజ్య కార్యక్రమాలు ప్రమోట్ చేసుకొనేందుకు పవన్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఆరోపించారు. అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అదనపు ఏజీ సాంబశివ ప్రతాప్ వాదనలు వినిపిస్తూ... ముఖ్యమంత్రి, మంత్రుల హోదాల్లో ఉన్న వ్యక్తులు సినిమాల్లో నటించడంపై ఎలాంటి నిషేధం లేదని తెలిపారు. నిర్మాత అభ్యర్థనను పరిగణనలోకి తీసుకొని హరిహర వీరమల్లు సినిమా టికెట్ ధరల పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వివరించారు. వ్యాజ్యానికి విచారణార్హత లేదని, దీనిని కొట్టివేయాలని కోరారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి వ్యాజ్యాన్ని కొట్టివేశారు.

# ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్స్ చెక్ అందజేత!

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ ఈ. వెంకటేశ్వర్లు కందుకూరు బ్రాంచ్ మేనేజర్ బి. నాగేశ్వరావు**



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రగతి గ్రామీణ బ్యాంక్ లో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన షేక్ ఆఫ్రిన్ కు బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఈ. వెంకటేశ్వర్లు, మేనేజర్ బి. నాగేశ్వరావు బుధవారం అందజేశారు. మండల ములోని పలుకూరు షేక్ సుభాని భాష రోడ్డు ప్రమాదంలో మరణించారు. గతంలో మా గ్రామంలో అర్ధిక అక్షరాస్యత కేంద్రం కందుకూరు కౌన్సిలర్లు, మీరా మొహిద్దిన్, అనిల్ కుమార్ ఆర్థిక అక్షరాస్యత అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కౌన్సిలర్లు బ్యాంకింగ్ పథకాలపై, సామాజిక భద్రతా పథకాలపై, డిజిటల్ బ్యాంకింగ్ పై, ప్రైవేటు ఆర్థిక సంస్థల మోసాలపై, ఆన్లైన్ బ్యాంకింగ్ మోసాలపై,అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, రిజర్వ్ బ్యాంక్ అంబుడ్స్మన్,అన్ క్లెయిమ్ డిపాజిట్లు పై అవగహాన కల్పించారు. అంతే కాకుండా పి యం యస్ బి వై పి యం జె జె బి వై భీమా లు ఉంటాయి అని ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కి సంవత్సరానికి 20/- రూపాయలు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన సంవత్సరానికి 436/- రూపాయల ప్రీమియం చేసుకున్నట్లయితే ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పుడు వ్యక్తికి 2,00,000/-రూపాయిలు ఇన్సూరెన్స్ ఉంటుందని, రూపే ఎటిఎం కార్డు ఉపయోగించినవరీకి ప్రమాదవశాత్తు మరణించి నట్లు అయితే 2,00,000 భీమా వస్తుంధని తెలియ జేశారు .నా భర్త చనిపోయిన విషయం వారికి తెలియజేయమని అన్నారు .. మా భర్త పాస్‌బుక్ చూపిస్తే సార్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు కందుకూరు బ్రాంచ్ లో స్టేట్‌మెంట్ తీసి చూస్తే నా భర్త ఖాతా నుండి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ఇన్సూరెన్సు వుంద ని బ్రాంచ్ మేనేజర్ నాగేశ్వరరావు చెప్పారు. ఇన్సూరెన్స్ కి అప్లై చేసారు.నా భర్తకు నామిని అయిన నాకు ఇన్సూరెన్స్ డబ్బులు 2,00,000/-ల రూపాయలు నా బ్యాంకుఖాతాకు జమ చెసారు. నాకు ఈ డబ్బులతో నేను వ్యవసాయం చేసుకుంటూ నా పిల్లలు ను చదివించుకోవడం నా కుటుంబ అభివృద్ధి కి ఉపయోగించుకుంటాననీ చెప్పారు.మాకు ఇంత పెద్ద సహాయం అందించిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బ్యాంకు మేనేజర్ నాగేశ్వరరావు ఎస్.ఎస్.టీ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులు , ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్ లకుప్రత్యేక ధన్యవాదాలను తెలియ జేశారు .కందుకూరు ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు మీరా మొహిద్దిన్, అనిల్ కుమార్ లకు కృతజ్ఞతలను తెలిపారు.

# ఎమ్మెల్యే ముత్తుముల చొరవతో దశాబ్దాల భూ సమస్యకు పరిష్కారం..

## ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గిద్దలూరు ప్రజలు..

**క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా...** గిద్దలూరు పట్టణంలోని రేడియో బావి సెంటర్ వాసులు గత కొన్ని దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న ఓ ప్రధాన భూ సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి , విశేష కృషితో ఈ ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమమైంది.

గిద్దలూరు పట్టణంలోని రేడియో బావి సెంటర్ ప్రాంతంలో సర్వే నెంబర్ 435/1 కింద అనేక ప్రైవేట్ ఆస్తులు, ఇళ్లు ఉన్నాయి. అయితే, గత కొన్ని దశాబ్దాలుగా ఈ భూములు పొరపాటున లేదా సాంకేతిక కారణాల వల్ల స్థానిక శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి ఆలయ భూముల జాబితాలో (నిషేధిత ఆస్తుల కింద) ఉండిపోయాయి.

దీని కారణంగా దశాబ్దాలుగా అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ సొంత ఆస్తులను అత్యవసర పరిస్థితుల్లో అమ్ముకోవాలన్నా, కొత్తగా కొనుగోలు చేయాలన్నా లేదా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నా చట్టపరంగా వీలుకాక నానా అవస్థలు పడ్డారు. ఆస్తి పత్రాలు ఉన్నా, వాటి పై హక్కులు చెలాయించలేని నిస్సహాయ స్థితిలో ఆ ప్రాంత వాసులు ఉండిపోయారు.

ఈ దీర్ఘకాలిక సమస్యను అక్కడి ప్రజలు గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి , దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల ఇబ్బందులను, వారి మనోవేదనను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే , ఈ సమస్య పరిష్కారానికి నడుంబిగించారు.

ఈ సమస్య పరిష్కారం కోసం ఆయన పలుమార్లు జిల్లా కలెక్టర్ ,ని స్వయంగా కలిసి పరిస్థితిని వివరించారు. రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులతో సమీక్షలు జరిపి, అవి ప్రైవేటు ఆస్తులే అని నిరూపించేలా దస్త్రాలను పరిశీలించి, అధికారులకు తగిన ఆధారాలు సమర్పించడంలో ప్రజలకు అండగా నిలిచారు. ప్రభుత్వ స్థాయిలో నిరంతరం ఒత్తిడి తెచ్చి, ఈ ఫైలు ముందుకు కదిలేలా ఎంతగానో శ్రమించారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి , నిరంతర కృషి ఫలించి సర్వే



నెంబర్ 435/1 లో ఉన్న ప్రైవేటు వ్యక్తుల ఆస్తుల పై ఉన్న ఆంక్షలను తొలగిస్తూ జిల్లా కలెక్టర్ , తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తాజా ఉత్తర్వుల ప్రకారం, గిద్దలూరు తహసీల్దార్ వారు కూడా ఆన్లైన్ లో మార్పులు చేయటంతో ఇకపై ఆ ప్రాంత వాసులు ఎలాంటి ఆటంకాలు లేకుండా తమ ఆస్తులను అధికారికంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు, అలాగే క్రయవిక్రయాలు (అమ్మకాలు, కొనుగోళ్లు) స్వేచ్ఛగా జరుపుకోవచ్చు. కలెక్టర్ ఉత్తర్వులు వెలువడటంతో రేడియోబావి సెంటర్ ప్రాంత వాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఏళ్ల నాటి తమ ఆస్తుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, తమ కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ,కి ఆ ప్రాంత ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తమ దశాబ్దాల కల నెరవేర్చిన ఆయన సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు....

# పునర్విభజనలో..ప్రజా ప్రయోజనమే లక్ష్యం!

## రాష్ట్రంలో 100 మంది కొత్త వారికి చోటు

## స్థానికంలోనూ గెలవాలి: పవన్



**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) అంశంలో ప్రజా ప్రయోజనమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు ముందుకు వెళ్లాలని జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. మంగళవారం విజయవాడలో జనసేన పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కీలక సమావేశం నిర్వహించారు. పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. 2009లో చివరిసారిగా నియోజకవర్గాల పునర్విభజన జరిగినప్పుడు రాష్ట్రం, దేశంలో చోటు చేసుకున్న పరిణామాలను గుర్తు చేసుకోవాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా, ప్రజాప్రయోజనమే లక్ష్యంగా, సహేతుకంగా పునర్విభజన జరిగేలా ప్రజాప్రతినిధులు ముందుకు వెళ్లాలన్నారు. కేంద్రం తీసుకోబోయే నిర్ణయంతో అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయని తెలిపారు. ఇప్పుడున్న నియోజకవర్గాలను 50 శాతం పెంచాలన్న కేంద్రం నిర్ణయం హర్షణీయమన్నారు. ఈ నిర్ణయంతో ఏపీలో 88 అసెంబ్లీ, 12 పార్లమెంట్ సీట్లు పెరుగుతాయని, కొత్తగా 100 మంది ప్రజాప్రతినిధులను చట్ట సభలకు పంపించే అవకాశం వచ్చిందని చెప్పారు. డీలిమిటేషన్‌పై జనసేన ఏవిధంగా ముందుకు వెళ్లాలి?. ఎటువంటి కార్యాచరణ అవలంభించాలి?. అనే అంశాలపై సూచనలు చేయడానికి ఎమ్మెల్యేలతో కూడిన కమిటీని నియమించాలని మంత్రి నాదెండ్ల మనోహర్‌ను ఆదేశించారు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా పార్టీ పరంగా కార్యాచరణ నిర్దేశించుకుందామన్నారు. రాష్ట్రంలో కొద్ది నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని పవన్ కల్యాణ్ తెలిపారు. కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు పని చేయాలని, క్షేత్రస్థాయిలో కూటమి నేతలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఏ ఎన్నిక జరిగినా గెలుపే లక్ష్యంగా కష్టపడాలన్నారు.

గత స్థానిక ఎన్నికల్లో అభిలషణీయ సంఖ్యలో గెలుపొందడం జనసేన శ్రేణుల పోరాట పటిమకు నిదర్శమని పేర్కొన్నారు. 'ఉద్యమి' సభ్యత్వం ఎంత అధికంగా ఉంటే పార్టీ అంత బలంగా ఉంటుందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు వివిధ వర్గాల ప్రజలను కలిసి ఓట్లను అభ్యర్థించిన విధానాన్నే ఇప్పుడు కూడా అనుసరించాలని సూచించారు. రాజకీయ కార్యకలాపాల్లో కుటుంబసభ్యుల ప్రమేయాన్ని ఎంత వరకు పరమితం చేయాలో ప్రజాప్రతినిధులు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. వ్యక్తులు చేసిన పనులు వారికే పరిమితం అవ్వాలని, పార్టీపై ప్రభావం పడకూడదని స్పష్టం చేశారు. మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీలు నాగబాబు, పి. హరిప్రసాద్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు, సింగిల్ రేషన్ కార్డులు: మంత్రి డోలా

**మార్చి 25 క్రైమ్ కౌంటర్ న్యూస్):** సమాజంలో ట్రాన్స్‌జెండర్లకు గౌరవప్రదమైన జీవనోపాధి కల్పించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా.. ట్రాన్స్‌జెండర్లకు స్వయం ఉపాధిని అందించే లక్ష్యంతో రాయితీపై సీఎన్‌జీ ఆటోలను పంపిణీ చేస్తున్నారు. విశాఖపట్నంలో జరిగిన ఒక కార్యక్రమంలో మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి ట్రాన్స్‌జెండర్లకు ఈ ఆటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డులు అందించేందుకు కూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

# ప్రజలకు బిగ్ అలర్ట్.. రాబోయే 3 నెలల వాతావరణంపై కీలక అప్‌డేట్.



**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రానున్న మూడు నెలల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలపై అధికారులతో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 40 నుండి 42 డిగ్రీల వరకూ ఉష్టోగ్రతలు నమోదు అవుతున్నాయని.. రానున్న రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశం ఉన్నందని తెలిపారు. ఎండ తీవ్రత, వడగాల్పుల నుండి ఉపశమనం పొందేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజల్లో తగిన అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ముఖ్యంగా ఉపాధి కూలీలు ఉదయం 11 లోపు పనిముగించాలని, పనిచేసే చోట్ల తాగునీరు, మజ్జిగ, టెంట్లు,ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు జరుగున్నందున ఆయా పరీక్షా కేంద్రాల వద్ద తగిన తాగునీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలని అన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్సుకో అధికారులను జయలక్ష్మి ఆదేశించారు.

ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, జలవనరుల శాఖ సమన్వయంతో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఎండల వల్ల పశువులకు ముప్పు కలగకుండా గ్రామాల్లోని నీటి తొట్టెలను ట్యాంకర్లతో నిరంతరం నింపాలని, పశు గ్రాసం విషయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య, విద్య, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,రక్షిత మంచినీటి సరఫరా, కార్మిక, వ్యవసాయ, విద్యుత్, స్వర్ణ గ్రామ-వార్డు సచివాలయాల, నీటిపారుదల, ఫిషరీస్ తదితర విభాగాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను తీసుకుని ప్రజలను పూర్తి అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్-26 ప్రకారం తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విపత్తుల సంస్థ, ఆర్టిజిఎస్, వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి స్టేట్, జిల్లా, డివిజన్ స్థాయిలో నోడలు అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. ఎండతీవ్రత జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిద ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఏపి ప్రాంతాల్లో అధిక ఉష్టోగ్రతలు నమోదు అయ్యేది ముందుగానే ప్రజలకు సంక్షిప్త సందేశాలు జారీ చేయడం ద్వారా అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను ఆదేశించారు. ఎండలు రోజురోజుకీ పెరుగుతున్న క్రమంలో బయటకు వెళ్లేటప్పుడు ఎలాంటి రక్షణ లేకుండా వెళ్లవద్దని ప్రజలకు సూచించారు.

ఎండా కాలంలో సాధారణంగా నమోదయ్యే ఉష్ణోగ్రతల కంటే 4 నుంచి 5.4 డిగ్రీల సెల్సియస్ వరకు అధికంగా నమోదైతే ఆ పరిస్థితులను హీట్ వేవ్ అంటారని కొన్నిసార్లు అది 6.4 డిగ్రీల సెల్సియస్ కంటే అధికంగా ఉంటే దానిని తీవ్రమైన హీట్ వేవ్ అంటారని పేర్కొన్నారు. ఎక్కువ ఎండలో తిరిగి వడదెబ్బ తగిలితే శరీరంలో నియంత్రణ వ్యవస్థ దెబ్బతింటుందని,దాని వల్ల శరీర ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారని డాక్టర్లు తెలియ జేస్తున్నారని అన్నారు. వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు నీటిని అధికంగా తీసుకోవడంతో పాటు తేలికపాటి ఆహారం తీసుకోవాలని సూచించారు.ఎండ వేడిమి అధికంగా ఉన్నప్పుడు ముఖ్యంగా ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని ప్రజలకు తెలియజేశారు. ఇక రాష్ట్ర విత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 12వ తేదీన అత్యధికంగా 42.6 సెంటీగ్రేడ్, 13న 42.4 సెంటీగ్రేడ్ ఉష్టోగ్రతలు నమోదు అయ్యాయని తెలిపారు. భారత వాతావరణ శాఖ అంచనా ప్రకారం ఈఏడాది మార్చి నుండి మే వరకూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వడగాల్పులు వీచే అవకాశం అధికంగా ఉందని తెలుస్తోందని వివరించారు. అధిక ఉష్టోగ్రతలు, వడగాల్పుల నుండి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై ఇప్పటికే ఐశీ'ం, ఐశీత్"ం పై వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు తగిన చర్యలు తీసుకున్నట్టు వివరించారు. అంతేగాక ఆర్టీజిఎస్, ఎస్డీఎంఎ నుంచి ఎప్పటికప్పుడు వాట్సప్,సోషల్ మీడియా ద్వారా అలెర్టులు జారీ చేస్తున్నట్టు ప్రఖర్ జైన్ తెలిపారు. ప్రజలు ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు సంప్రదించాలన్నారు.

క్రైమ్ కౌంటర్ విజయవాడ

# మీ నమ్మకం వృథా కాదు!

## గ్రామగ్రామానా అభివృద్ధి వెలుగులు
## ఏడాది ఓపికపడితే వేలకొద్దీ ఉద్యోగాలు
## కుప్పం పర్యటనలో నారా భువనేశ్వరి




**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్): కుప్పం(చిత్తూరు):** 'ఆ మనిషి మీద నమ్మకంతో 8 సార్లు గెలిపించి, నాలుగుసార్లు ముఖ్యమంత్రిని చేశారు. మీ నమ్మకం వృథా పోదు. మీకు ఏమి కావాలో అన్నీ చేస్తారు. గ్రామగ్రామానా అభివృద్ధి వెలుగులు పంచుతారు' అని నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం కుప్పం వచ్చిన ఆమె, తొలి రోజైన మంగళవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంకలదొడ్డి, సింగారపురం, మోట్లచేను, కూసూరు, పైపాళ్యంలలో మహిళలతో ముఖాముఖి సమావేశాల్లో పాల్గొన్నారు. కుప్పంలో రూ.2,203 కోట్ల అభివృద్ధి పనులు జరగుతున్నాయన్నారు. 'కుప్పానికి రూ.7,121 కోట్ల పెట్టుబడితో 17 పరిశ్రమలు రాబోతున్నాయి.ఇప్పటికే అందులో రూ.2,203 కోట్ల పెట్టుబడితో కొన్ని కార్యకలాపాలు ప్రారంభించాయి. ఈ పరిశ్రమల వల్ల 7,093 మందికి ప్రత్యక్షంగా, 15,237 మందికి పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఏడాది ఓపిక పడితే మన బిడ్డలందరికీ ఉద్యోగాలు దొరుకుతాయి' అంటూ లెక్కలు చెప్పారు. గతంలో పోలిస్తే తాగునీటి సమస్యపై తనకు అందిన అర్జీలు ఇప్పుడు తక్కువగా ఉన్నాయన్నారు. కృష్ణా జలాలను కుప్పం తీసుకురావడమే దీనికి కారణమన్నారు. గత ప్రభుత్వ పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణంలో సీఎం చంద్రబాబు బిజీగా ఉండటంతో ఆయన తరపున తాను మూడు నెలలకోసారి కుప్పం వచ్చి ప్రజల సాదకబాధకాలు తెలుసుకుంటున్నానన్నారు.విద్యార్థులతో ముచ్చట్లు: మంకలదొడ్డిలోని అంగన్వాడీ కేంద్రాన్ని, టి.సదుమూరు జడ్పీ ఉన్నత పాఠశాల, పైపాళ్యంలో విలువల బడిని భువనేశ్వరి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. క్రమశిక్షణ, పట్టుదల, పరిశ్రమ, విలువలతో కూడిన విద్య ఉన్నత స్థానాలకు చేరుస్తుందన్నారు. మోట్లచేనులో జరిగిన మహిళలతో ముఖాముఖి కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. 'మా గ్రామంలోని పాఠశాలకు రాకపోకలు సాగిచేందుకు బస్సు సౌకర్యం కల్పించినందుకు ధన్యవాదాలు. అలాగే మా ఊర్లో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఏర్పాటు చేయాలి' అని విద్యార్థులు ఆమెను కోరారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వారి వెనుక నేను, బ్రాహ్మణి

సీఎంగా చంద్రబాబు, మంత్రిగా లోకేశ్ విజయవంతమైన నేతలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లగలుగుతున్నారంటే వారిని వెనుకనుంచి నడిపించే తాను, బ్రాహ్మణి కారణమని భువనేశ్వరి పేర్కొన్నారు. అలాగే ఆయా కుటుంబాలు అభివృద్ధి పథంలో పయనించాలన్నా స్త్రీ చోదక శక్తి కావాలని పిలుపునిచ్చారు. కుప్పంలో మహిళా సాధికారతకోసం చంద్రబాబు ఎన్నో అవకాశాలు సృష్టించారని గుర్తుచేశారు. అలీప్ సంస్థ ద్వారా మహిళలకు ఆసక్తి కలిగిన రంగాల్లో శిక్షణ ఇస్తున్నారని, దీనికోసం పేర్లను రిజిస్టర్ చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.

# గ్రామీణాభివృద్ధే కూటమి ధ్యేయం-ఎమ్మెల్యే డాక్టర్ కామినేని



**ఏలూరు జిల్లా ముదినేపల్లి::::క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి:::: ::** గ్రామీణాభివృద్ధే కూటమి ధ్యేయం-ఎమ్మెల్యే డాక్టర్ కామినేని

గ్రామీణ ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆరోగ్యకరమైన తాగునీటిని సరఫరా చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ముదినేపల్లి మండలంలోని వడాలి గ్రామంలో మంచినీటి సరఫరా పథకాన్ని జడ్పీ నిధులు 15 లక్షలతో మర మత్తు చేసిన ఫిల్టర్ బెడ్లను , ఉపాధి పథకం కింద రామాలయం వద్ద నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించగా మరో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి పథకం నిర్వహణ సక్రమంగా ఉండాలని ప్రజలు దాన్ని చక్కగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని పలు సమస్యలను మహిళలు ఎమ్మెల్యే వద్ద ఏకరువు పెట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు , రాష్ట్ర టిడిపి కార్యదర్శి కొత్త నాగబాబు , ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్ , మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుందరరామయ్య , జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పోసిన పాండురంగారావు , చల్లగుళ్ల శోభనాద్రిచౌదరి , చలసాని జగన్ మోహన్ రావు తదితర నాయకులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ప.గో.జిల్లాలో డీలిమిటేషన్.. నూతన నియోజకవర్గాలు ఎన్నంటే..

**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2011 జనాభా లెక్కల ఆధారంగా పశ్చిమ గోదావరి జిల్లాలో మూడు, ఏలూరు జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. 2029లో జరిగే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో సామాజిక సమీకరణల్లో భాగంగా తమకు టిక్కెట్లు లభించనున్నాయని పార్టీల్లోని ఆశావహులు అప్పుడే ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటి వరకు నాలుగుసార్లు

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఇప్పటివరకు 1852, 1962, 1978, 2008 సంవత్సరాల్లో నాలుగుసార్లు నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 1952లో మొదటిసారి ఉమ్మడి పశ్చిమలో 19 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగాయి. 1963 పునర్విభజనలో 17, 1873 పునర్విభజనలో 15 నియోజకవర్గాలు ఏర్పడ్డాయి. 2011 జనగణన ప్రకారం.. జనాభా 37.86 లక్షలు. 2022 ఏప్రిల్ 4న పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మూడు ముక్కలైంది. నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పశ్చిమ గోదావరి జిల్లాగాను, ఏలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాగాను మారడంతో వాటి పరిధిలో ఏడేసి అసెంబ్లీ నియోజకవర్గాలుగా విభజించారు. 2022 జిల్లాల విభజన తర్వాత పశ్చిమ జనాభా 17.80 లక్షలు. ఇందులో ఓటర్లు 14 లక్షలు. ఏలూరు జనాభా 30.06 లక్షలు కాగా, ఓటర్లు 16 లక్షలు. ఇప్పుడు ఈ లెక్కల ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరుగుతుంది. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి లక్షన్నర నుంచి లక్షా 60 వేల మంది ఓటర్లు ఉంటారని అంచనా.

ఏలూరులో పెరిగేవి రెండు..!

ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు, చింతలపూడి, పోలవరం, నూజివీడు కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. వీటిలో రెండు నియోజకవర్గాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఏలూరు– దెందులూరు మధ్య మరొకటి రావచ్చు. ఏలూరు నగరంలో ఇటీవల ఏడు పంచాయతీలు పెరిగాయి. ఏలూరు రూరల్ మండలంలోని 14 గ్రామాలతోపాటు, దెందులూరు నియోజకవర్గంలో దెందులూరు, పెదవేగి, పెదపాడు మండలాల పరిధిలోని కొన్ని గ్రామాలను కలిపి తీసుకుంటే అదనపు నియోజకవర్గం ఏర్పడనుంది. వాస్తవంగా దెందులూరు నియోజకవర్గం ఇప్పుడు నాలుగున్నర మండలాలతో భారీ విస్తీర్ణం ఉంది. దెందులూరులో 2.23 లక్షల మంది ఓటర్లులున్నారు. జనాభా కూడా దాదాపు 3 లక్షల పైమాటే. దీంతో ఇక్కడ కొత్త నియోజకవర్గం ఏర్పడనుంది. పోలవరం నియోజకవర్గంలోను ఏడు మండలాలున్నాయి. ఇక్కడ సమీప మండలాలను తీసేసి విడిగా జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ కేంద్రంగా జంగారెడ్డిగూడెం నియోజకవర్గంగా ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, జంగారెడ్డిగూడెం రూరల్‌ను చింతలపూడిగా వదిలేసే అవకాశం ఉంది. అటు పోలవరం నియోజకవర్గంలో దాదాపు 3 లక్షలపైనే జనాభా ఉన్నారు. కొన్ని మండలాలను కలిపి జంగారెడ్డిగూడెంకు ఎటాచ్ చేసే అవకాశాలున్నాయి. అప్పుడు ఓటర్ల లెక్కలు సరిపోయే అవకాశం ఉంది. దీనిపై పూర్తి స్వరూపం, విధి విధానాలు వస్తే గానీ వాస్తవ రూపం కొత్త అసెంబ్లీ స్థానాలకు రానుంది.

ఉమ్మడి జిల్లాలో ఓటర్లు..

ఉంగుటూరు నియోజకవర్గంలో 2,06,487మంది ఓటర్ల ఉండగా దెందులూరు 2,24,013, ఏలూరు 2,35,345, నూజివీడు 2,38,081, పోలవరం 2,53,981, చింతలపూడి 2,75,069, కైకలూరు 2,05,804 మంది ఓటర్లు ఉన్నారు. అన్నీ నియోజకవర్గాల్లో కలిపి మొత్తం 16,37,430 మంది ఓటర్లున్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో..

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో




భీమవరం, ఉండి, నరసాపురం, పాలకొల్లు, ఆచంట, తణుకు, తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. జిల్లాలో పది నియోజకవర్గాలకు పెరిగే అవకాశం ఉంది. ఆచంట, పాలకొల్లు, నరసాపురం మినహా మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లోను రెండు లక్షలకు పైగానే ఓటర్లున్నారు. ఏ మండలం ఏ నియోజకవర్గంలోకి వెళుతుందనే చర్చ మొదలైంది.

భీమవరం రెండు కానుందా...

జిల్లా కేంద్రం భీమవరాన్ని రెండు నియోజకవర్గాలు కానున్నాయి. వన్ టౌన్‌లో కొన్ని గ్రామాలను కలిపి ఒకటి, టూ టౌన్‌లో మరికొన్ని కలిపి మరో నియోజకవర్గం ఏర్పాటు కానుందనే అంచనాలు ఉన్నాయి. ఉండి నియోజకవర్గంలో మండలం భీమవరం–2లో కలవనుంది. ఎప్పటిలాగే వన్ టౌన్‌లో వీరవాసరం మండలాన్ని ఉంచి మరో నియోజకవర్గం ఏర్పాటయ్యే అయ్యే అవకాశం ఉంది. గతంలో వీరవాసరం పాలకొల్లు నియోజకవర్గంలో, పాలకోడేరు భీమవరంలో ఉండేది. భీమవరంలో వీడవాసరాన్ని కలిపారు. పాలకోడేరును ఉండి నియోజకవర్గంలో విలీనం చేశారు. సామాజిక వర్గాల సమీకరణాల్లోను మార్పు చోటు చేసుకుంది. గతంలో క్షత్రియ సామాజికవర్గానికి మూడు నియోజకవర్గాలు ఉండేవి. అక్కడ అదే సామాజిక వర్గానికి ఇవ్వాలన్న తలంపు పార్టీలకు ఉండేది. గత పునర్విభజనలో ఉండి ఒక్కటే ఆ సామాజికవర్గానికి మిగిలింది. ఆశావహులు ఎక్కువ మంది ఉన్నారు. నియోజకవర్గాలు తక్కువయ్యాయి. మరోవైపు నేతల ఆశలు తల్లకిందులయ్యాయి. ఇప్పుడు కొత్త తరం వచ్చింది. టిక్కెట్లను ఆశించే వారి సంఖ్య పెరిగింది. పునర్విభవజనలో నియోజకవర్గాలు పెరిగితే తమకు అవకాశాలు వస్తాయన్న జోష్ నేతల్లో నెలకొంది.

పెరిగే మూడు నియోజకవర్గాలు ఏవి..?

గత పునర్విభజనలో మండలం ఒక్కటైతే, గ్రామాలు మరో నియోజకవర్గంలో ఉండేవి. వీటిని చాలా వరకు సరిదిద్దారు. పోడూరు మండలంలో కొన్ని ఆచంటలో, ఇంకొన్ని పాలకొల్లులో కలిపారు. ఒక మండలంలో గ్రామాలు మరో నియోజకవర్గంలో కలిపితే హద్దులు మారిపోయే అవకాశం ఉంటుంది. ఫలితంగా మూడు నియోజకవర్గాల పెంపుపై పెద్ద కసరత్తే చేయాలి. ఒక లెక్క ప్రకారం... నరసాపురం, పాంకొల్లు, ఆచంట నియోజకవర్గాలు నాలుగు గాను, తణుకు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాలతో పాటు గణపవరం మండలం కలిపి మూడు నియోజకవర్గాలుగాను అయ్యే ఛాన్స్ ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

డీలిమిటేషన్‌పై సీఎం చర్చ

'2029 నాటికి రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్ సభ స్థానాలు పెరనున్నాయి. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లకు పార్టీ పరంగా సిద్ధంగా ఉండాలి. మంత్రులు, ఎమ్మెల్యేలు వీటిపై అవగాహన పెంచుకోవాలి' అని ఏలూరు జిల్లా ఎమ్మెల్యేల సమావేశంలో సీఎం చంద్రబాబు సూచించారు.

# తిరుపతిలో పెరగనున్న డివిజన్లు

## 50నుంచి 66కు పెంపు
## గ్రేటర్ అయితే మరో 10 పెరిగే అవకాశం




**మార్చి 25 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** తిరుపతి సిటీ: జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల పునర్విభజనకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో డివిజన్ల సంఖ్య పెరగనుంది. ప్రస్తుతం ఉన్న 50 డివిజన్లు 66కు పెరగనుండగా భవిష్యత్తులో గ్రేటర్‌గా విస్తరించినట్లైతే 76కు చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిరుపతి నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ప్రస్తుత వార్డుల పరిమితులు మారనున్నాయి. 4 లక్షల జనాభా ఉంటే 66 వార్డులకు విస్తరించాలని తాజా ఉత్తర్వులు చెబుతున్నాయి. వాస్తవానికి తిరుపతి జనాభా అంచనా 4.52 లక్షలు.

దీంతో ప్రస్తుతమున్న 50 డివిజన్లకు మరో 16 వార్డులు అదనంగా కలవనున్నాయి. జనాభా పెరుగుదలతో పాటు కొత్త కాలనీలు విలీనం చేసిన కారణంగా ప్రజలకు సేవలు అందించడంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న పునర్విభజన నిర్ణయం నగరపాలనను మరింత సమర్థవంతం చేయనుంది. చిన్న డివిజన్ల రూపకల్పనతో ప్రతి ప్రాంతంపై ప్రత్యేక దృష్టి సారించే అవకాశం కలుగుతుంది. భవిష్యత్తులో తిరుపతిని గ్రేటర్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసే దిశగా కూడా ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. 7.86 లక్షల జనాభాతో 65 గ్రామాలను విలీనం చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేసి ప్రభుత్వానికి ఇటీవల పంపిన విషయం తెలిసిందే.

6 నుంచి 10 లక్షల లోపు జనాభా ఉంటే 76 వార్డులుండాలని ప్రభుత్వ డీలిమిటేషన్ ఉత్తర్వు చెబుతోంది. దీంతో తిరుపతి గ్రేటర్‌తో ఎన్నికలు జరిగితే 76 డివిజన్లు ఉంటాయి.జనాభా ఆధారంగా వార్డుల సంఖ్య పెంచే ప్రతిపాదనతో నేతల్లో లెక్కలు మొదలయ్యాయి. డీలిమిటేషన్ ప్రక్రియతో స్థానిక రాజకీయాల్లో చర్చ మొదలైంది. కొత్త వార్డుల ఏర్పాటుతో కొత్త నాయకులకు అవకాశం లభించనుండగా ప్రస్తుత కార్పొరేటర్లలో తమ వార్డుల మార్పులపై కొంత ఆందోళన కనిపిస్తోంది. డీలిమిటేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించి జనాభా నిష్పత్తి ప్రకారం సమతుల్యంగా వార్డులను ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు.

క్రైం కౌంటర్
సినిమా





## జబర్దస్త్ రోహిణి ఒక్కో ప్రోగ్రాంకు ఎంత తీసుకుంటుంది?

ప్రస్తుతం బుల్లితెరపై బాగా బిజీగా ఉన్న ఆర్టిస్టుల్లో జబర్దస్త్ రోహిణీ కూడా ఒకరు. బుల్లితెరపై ప్రసారమయ్యే చాలా ప్రోగ్రామ్స్, ఈవెంట్స్ లో ఈ ముద్దుగుమ్మ సందడి కనిపిస్తుంటుంది. కొంచెం ఇష్టం కొంచెం కష్టం సీరియల్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రోహిణి జబర్దస్త్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. డిఫరెంట్ స్లాంగ్ కు తోడు కామెడీ సెన్స్ పుష్కలంగా ఉండడంతో ఆమెకు జబర్దస్త్ షోతో పాటు పలు టీవీ షోస్, ప్రోగ్రామ్స్ లలో అవకాశాలు వచ్చాయి. ఈ క్రమంలో బిగ్ బాస్ తెలుగు రియాలిటీ షోలో ఏకండా రెండు సార్లు కంటెస్టెంట్ గా పార్టిసిపేట్ చేసింది. విజేతగా నిలవకపోయినా తన ఆట, మాట తీరుతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. దీని తర్వాత రోహిణీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. సినిమాలు, వెబ్ సిరీసుల్లోనూ ఆమెకు అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా తెలుగు వెబ్ సిరీస్ సేవ్ ది టైగర్స్ లో రోహిణీ కామెడీకి అందరూ ఫిదా అయ్యారు. త్వరలోనే ఈ సిరీస్ మూడో భాగం కూడా రానుంది. మొత్తానికి రోజురోజుకీ తన క్రేజ్ ను పెంచుకుంటూ వరుసగా అవకాశాలను అందుకుంటోంది రోహిణీ. చేతి నిండా టీవీ షోస్, ప్రోగ్రామ్స్ తో ఫుల్ బిజీగా మారతోంది.

బాగా క్రేజ్ ఉన్న యాక్టర్ కావడంతో రోహిణీ రెమ్యూనరేషన్ కూడా ఎక్కువగానే ఉంటుందని తెలుస్తోంది. ఒక ప్రోగ్రాంకి ఆమె దాదాపు 75 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఉంటుందని తెలుస్తోంది. ఇక సినిమాలు, వెబ్ సిరీస్ లకు కూడా లక్షల్లోనే పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీటి ద్వారా ఆమె నెలకు సుమారు 15 లక్షలు సంపాదిస్తోందని సమాచారం. కాగా రోహిణీ తన సంపాదనతో ఇటీవల ఒక కొత్త సొంతిల్లు కొనుక్కుందట. అలాగే తన ఆదాయంతోనే తన తల్లికి ఎటువంటి లోటు లేకుండా చూసుకుంటోందట. ఈ విషయం తెలిసి నెటిజన్లు ఆమెపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.ఇదిలా ఉంటే జబర్దస్త్ రోహిణి గురించి ఈ మధ్య కొన్ని వార్తలు సోషల్ మీడియాలో బాగా వైరలవుతున్నాయి. ఆమె త్వరలోనే పెళ్లి చేసుకోనుందని నెట్టింట బాగా ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై ఇప్పటివరకు రోహిణీ స్పందించిన దాఖలాలు లేవు.



## మొటిమలు, గడ్డలు, అజీర్తికి చెక్ పెట్టే 5 అద్భుతమైన ఆకులు!

ప్రస్తుత కాలంలో కాలుష్యం, మారిన ఆహారపు అలవాట్ల వల్ల చర్మ సమస్యలు, జీర్ణ సంబంధిత ఇబ్బందులు సర్వసాధారణం అయ్యాయి. వీటికి ఖరీదైన మందులు వాడటమే కాకుండా, మన వంటింట్లో లేదా పెరట్లో దొరికే కొన్ని పచ్చని ఆకులతో శాశ్వత పరిష్కారం పొందవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం:వేపను 'సర్వరోగ నివారిణి' అని పిలుస్తారు. ఇందులో యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు మెండుగా ఉంటాయి. వేప ఆకులను పేస్ట్‌లా చేసి మొటిమలపై రాస్తే అవి త్వరగా తగ్గిపోతాయి. చర్మంపై వచ్చే వేడి గడ్డలు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో వేప అద్భుతంగా పనిచేస్తుంది.తులసి కేవలం పవిత్రమైన మొక్క మాత్రమే కాదు, గొప్ప ఔషధం కూడా. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంలో సహాయపడుతుంది. తులసి రసాన్ని ముఖానికి రాయడం వల్ల చర్మంపై ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. మొటిమల మచ్చలు కూడా తగ్గుతాయి.పుదీనా చర్మానికి చల్లదనాన్ని ఇస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. భోజనం తర్వాత పుదీనా ఆకులను నమలడం లేదా పుదీనా టీ తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం తగ్గుతాయి. ఇది చర్మంలోని అదనపు నూనెను తొలగించి మొటిమలు రాకుండా చూస్తుంది.కరివేపాకును కేవలం పోపు కోసమే కాకుండా ఆరోగ్య కోసమూ వాడాలి. ఉదయాన్నే పరగడుపున కరివేపాకులను నమలడం వల్ల జీర్ణక్రియ వేగవంతమై బరువు తగ్గడానికి తోడ్పడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను రక్షిస్తాయి.కొత్తిమీరలో విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇది శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడంలో (ణవీశీఇ) కీలక పాత్ర పోషిస్తుంది. తద్వారా



రక్తం శుద్ధి జరిగి చర్మం కాంతివంతంగా మారుతుంది.

ఈ ఆకులను రెగ్యులర్‌గా ఆహారంలో భాగం చేసుకోవడం లేదా ప్యాక్స్‌గా వాడటం ద్వారా మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. అయితే, ఏదైనా కొత్త చిట్కా పాటించే ముందు చర్మంపై ప్యాచ్ టెస్ట్ చేయడం లేదా నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

## నిద్రపోయే ముందు పసుపు పాలు తాగితే మీ బాడీలో ఏం జరుగుతుందో తెలుసా..?



శతాబ్దాలుగా భారతీయ ఇళ్లలో పసుపు పాలు ఒక సంప్రదాయ ఔషధంగా కొనసాగుతున్నాయి. రోగనిరోధక శక్తిని పెంచడంలో, గాయాలను మాన్పడంలో, రాత్రిపూట మంచి నిద్రను అందించడంలో దీనికి మించిన చిట్కా లేదని నమ్ముతారు. పసుపులో ఉండే కర్కుమిన్ అనే పదార్థంలోని యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఆరోగ్యకరమైన ఈ పానీయాన్ని తప్పుడు పద్ధతిలో లేదా తప్పుడు సమయంలో తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పసుపు పాలు తాగేటప్పుడు మనం చేసే అతిపెద్ద తప్పులు ఇవే

తాగిన వెంటనే నిద్రపోవడం

చాలా మందికి పసుపు పాలు తాగిన వెంటనే పడుకునే అలవాటు ఉంటుంది. కానీ పాలు జీర్ణం కావడానికి చాలా సమయం పడుతుంది. పాలు తాగిన వెంటనే నిద్రపోతే జీర్ణక్రియ మందగించి ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. పడుకోవడానికి కనీసం 1-2 గంటల ముందే పాలు తాగడం ఉత్తమం.

మోతాదుకు మించి వాడటం:

ఎక్కువ పసుపు వాడితే ఎక్కువ ఆరోగ్యం అనుకోవడం పొరపాటు. పసుపును అధికంగా తీసుకోవడం వల్ల కడుపులో అసౌకర్యం, గ్యాస్, కడుపు నొప్పి, కొన్ని సందర్భాల్లో విరేచనాలు కూడా సంభవించవచ్చు. రోజుకు చిటికెడు లేదా అర స్పూన్ కంటే ఎక్కువ పసుపు వాడకూడదు.

పరగడుపున తాగడం

కొంతమంది ఖాళీ కడుపుతో పసుపు పాలు తాగుతుంటారు. సున్నితమైన కడుపు ఉన్నవారికి ఇది సరిపడదు. దీనివల్ల కడుపులో చికాకు, ఎసిడిటీ లేదా అసౌకర్యం కలగవచ్చు.

వీరు పసుపు పాలకు దూరంగా ఉండాలి

పసుపు పాలు అందరికీ ప్రయోజనకరమైనవి కావు. ముఖ్యంగా ఈ క్రింది సమస్యలు ఉన్నవారు వీటిని నివారించాలి.

పిత్తాశయ సమస్యలు: గాల్ బ్లాడర్‌లో రాళ్లు లేదా ఇతర సమస్యలు ఉన్నవారు.

మందులు వాడేవారు: రక్తం పలుచబరిచే మందులు వాడుతున్న వ్యక్తులు.

ఇనుము లోపం: రక్తహీనత లేదా ఐరన్ లోపం ఉన్నవారు.

కిడ్నీ సమస్యలు: మూత్రపిండాల్లో రాళ్ల సమస్యతో బాధపడుతున్న వారు.

సరిగ్గా తయారు చేయడం ఎలా?

పసుపు పాలలోని పూర్తి ప్రయోజనాలు శరీరానికి అందాలంటే ఒక చిన్న చిట్కా పాటించాలి. పసుపు పాలు తయారు చేసేటప్పుడు అందులో కొద్దిగా నల్ల మిరియాల పొడి కలపండి. మిరియాలు కలపడం వల్ల పసుపులోని కర్కుమిన్‌ను శరీరం త్వరగా గ్రహిస్తుంది.

## కోహ్లీ, ధోనీ, రోహిత్‌లకు సాధ్యం కాని లిస్ట్‌లో ముగ్గురు ఎంట్రీ.!



భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహిస్తున్న ఐపీఎల్ ప్రతి ఏటా కొత్త రికార్డులను సృష్టిస్తుంది. కానీ, జట్టును విజేతగా నిలిపి, ఫైనల్ పోరులో అత్యుత్తమ ఆటగాడిగా నిలవడం అనేది ఒక ఎత్తు అయితే, దేశం తరపున ఆడకముందే ఆ ఘనత సాధించడం మరో ఎత్తు. ఎంఎస్ ధోనీ, జస్ప్రీత్ బుమ్రా వంటి వారు కూడా ఈ జాబితాలో లేకపోవడం గమనార్హం. ఇప్పటివరకు 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో కేవలం ముగ్గురు క్రికెటర్లు మాత్రమే ఈ అరుదైన మైలురాయిని చేరుకున్నారు.

1. మన్విందర్ బిస్లా (2012): ఈ జాబితాలో మొదటి పేరు మన్విందర్ బిస్లా. కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడిన ఇతను 2012 ఫైనల్ మ్యాచ్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 89 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఆ మ్యాచ్‌లో అతను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. విచారకరమైన విషయం ఏమిటంటే, ఇంతటి గొప్ప ప్రదర్శన చేసినా బిస్లా ఎప్పుడూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించలేకపోయాడు.

2. మనీష్ పాండే (2014): మరోసారి కోల్‌కతా జట్టు తరపున ఆడుతూ మనీష్ పాండే ఈ ఘనత సాధించాడు. 2014 ఫైనల్‌లో కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌పై 94 పరుగులు చేసి జట్టుకు రెండోసారి టైటిల్‌ను అందించాడు. అప్పటికి అతను టీమ్ ఇండియాలో అడుగుపెట్టలేదు. ఆ ప్రదర్శన తర్వాత ఏడాదికి 2015లో అతను భారత జట్టు తరపున అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టాడు.

3. కృనాల్ పాండ్యా (2017): ముంబై ఇండియన్స్ ఆల్ రౌండర్ కృనాల్ పాండ్యా ఈ జాబితాలో మూడో ఆటగాడు. 2017 ఫైనల్ మ్యాచ్‌లో ఉత్కంఠభరితమైన పరిస్థితుల్లో 47 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అప్పుడు అతను అరంగేట్రం చేయని ఆటగాడిగా అవార్డు అందుకున్నాడు. ఆ తర్వాత సుమారు ఒకటిన్నర సంవత్సరం తర్వాత అంటే 2018లో భారత జట్టులోకి ఎంపికయ్యాడు. తాజాగా 2025 సీజన్‌లో కూడా అతను అద్భుత ప్రదర్శన చేయడం గమనార్హం. రానున్న 2026 సీజన్‌లో నాలుగో ఆటగాడిగా ఎవరు నిలుస్తారో వేచి చూడాలి.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jagananna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No‘s: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In